

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com



నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం 26 నవంబర్ 2024 5 పేజీలు


# పాత పట్టా సర్టిఫికెట్లతో వ్యాపారం




- లక్షల్లో చేతులు మారుతున్న వైనం..
- పోటా పోటీగా అమ్మకాలు..
- పట్టాల జారీలో రిటైర్డ్ అధికారుల హస్తం?

**సూర్య ఆర్మూర్**

కొన్ని సంవత్సరాల క్రితం జారీచేసిన పాత పట్టా సర్టిఫికెట్‌లతో కొందరు వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఉద్యోగ విరమణ పొందిన రెవెన్యూ అధికారులు ఇప్పటికీ సర్టిఫికెట్లు జారీ చేయడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. బడుగు బలహీన వర్గాలు, దారిద్ర రేఖకు దిగువనున్న కుటుంబాల వారికి గృహ నిర్మాణాల కోసం కేటాయించే పట్టా సర్టిఫికెట్లు సంపన్న కుటుంబాల వారి చేతుల్లో ఉండటం విశేషం. ఎంతో కొంత ముట్ట చెబితే చాలు పట్టాలపై సంతకం పెట్టేస్తారు. అంతే అవి చేలామణిలోకి వచ్చేస్తాయి. వీటిని అందుకున్న మధ్యవర్తులు వారి ఇష్టమైన వారికి ఇష్టమొచ్చిన రేట్లతో అమ్మకాలు చేస్తారు. ఇది నిత్యం జరుగుతుండడం రెవెన్యూ వర్గాలకు సైతం అంతుచిక్కని ప్రశ్నల మారింది. అంతేకాకుండా ఒక పట్టాను ఇద్దరు ముగ్గురికి విక్రయించడం గమనార్హం. పట్టా సర్టిఫికెట్ల పై "బై" నెంబర్ వేస్తూ చలామణిలోకి తీసుకురావడం మరో ఎత్తుగడకు అద్దం పడుతోంది. తెలంగాణ ప్రభుత్వం సుమారు 5 సంవత్సరాల క్రితం పట్టా సర్టిఫికెట్లను జారీ చేయడం నిలిపివేసింది. ప్రభుత్వం నుండి ఇంటి స్థలానికి సంబంధించిన పట్టా సర్టిఫికెట్లు జారీ చేయాలంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలి. అనంతరం ఆయన ఆదేశాల మేరకే అర్హులైన లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్లు జారీచేసే అవకాశం ఉంటుంది. కానీ వీటన్నిటిని పక్కనపెట్టిన కొందరు "పైరవి కారులు" పాత సర్టిఫికెట్లను అమ్ముకోవడం, కొనుక్కోవడం వంటివి జరుగుతున్నట్లు సమాచారం. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఆర్మూర్ పట్టణంలోని సర్వే నంబర్ 401/66 జర్నలిస్ట్ కాలనీలో పట్టా సర్టిఫికెట్ల జాతర కొనసాగుతోందని తెలిసింది. సుమారు 50 సంవత్సరాల క్రితం ఏర్పడిన జర్నలిస్ట్ కాలనీలో ఇప్పటికీ ప్రభుత్వ పట్టా సర్టిఫికెట్లు జారీ కావడం గమనార్హం. ఈ విషయాన్ని కొంతమంది స్థానికులు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. అవి మాకు (మిగతా 2లో)



## పోలీసు అధికారులు కేసుల పరిష్కారానికి
# మరింత చొరవ చూపాలి
### - జిల్లా ఎస్పీ సింధు శర్మ

**సూర్య కామారెడ్డి**

కేసుల పరిష్కారానికి మరింత చోరవ చూపాలని... అధికారులకు పూర్తిస్థాయిలో కేసుల పట్ల అవగాహన ఉండాలని.. కలిసి కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ నెలవారీ నేర సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ.. పెండింగ్ (అండర్ ఇన్వెస్టిగేషన్)లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు నమో దు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని పరిశో ధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండా లని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత (మిగతా 2లో)



# మహిళా హత్య కేసును ఛేదించిన పోలీసులు
### - ముగ్గురి అరెస్టు రిమాండ్

సూర్య- బిక్కనూర్ 2లో




## ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి
# వెంటనే చర్యలు తీసుకోవాలి
### - కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

ప్రజల సమస్యలపై ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ (మిగతా 2లో)



# పోలీసు అధికారులు కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలి

*(మొదటి పేజీ తరువాయి)*

చొరవ చూపాలని సూచించారు. కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. ఫంక్షనల్ వర్టికల్స్ అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి ల యొక్క ప్రాముఖ్యత పై అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు.జిల్లాలో దొంగతనాలు జరగకుండా పగలు,రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్తుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,అక్రమ ఇసుక పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని అన్నారు. విధులలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన పోలీసు అధికారులు మరియు సిబ్బందిని గుర్తించి వారికి ఎస్పి గారు అవార్డులు అందజేయడం జరిగింది వారిలో 1. ఎన్. శ్రీనివాస్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిసిఎస్, 2. కే చంద్రశేఖర్ రెడ్డి కామారెడ్డి ఎస్ హెచ్ ఓ, 3. ఏ. తిరుపయ్య టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్. 4. సంపత్ కుమార్ సర్కిల్ ఇన్స్పెక్టర్ భిక్నూర్, 5 . పుష్పరాజ్ యస్ఐ రాజంపేట, 6. సాయికుమార్ యస్ఐ భిక్నూర్ , 7. సుధాకర్ యస్ఐ నిజాంసాగర్ 8. శ్రీనివాస్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్, 9. సదయ్య, శ్రీనివాస్, రాములు, రాజ గౌడ్, శ్రావణ్, నరేష్, రవి, స్వామి, శ్యామ్, ఎస్ కె పసి, ఇద్రీస్, శంకర్, దిలీప్ కుమార్, అబ్దుల్ హైమద్, ఎండి నదీమ్ కానిస్టేబుళ్లు మరియు గోవింద్ హోంగార్డ్ లకు ప్రశ%శీ%ష పత్రాలను అందచేసి అభినందించడం జరిగింది. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి గారు, డీఎస్పీలు నాగేశ్వరరావు, సత్యనారాయణ, శ్రీనివాసులు, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ మురళి, సీఐలు మరియు ఎస్ఐలు పాల్గొన్నారు.

# ఎల్లాపూర్ తండాకు గర్వకారణం - బంగి నిర్మల కానిస్టేబుల్‌గా ఘనత

**సూర్య, రాజంపేట**

రాజంపేట మండలం ఎల్లాపూర్ తండాకు చెందిన బంగి నిర్మల, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించి, ట్రైనింగ్ పూర్తి చేసి స్వగ్రామానికి తిరిగి రావడంతో ఆమెకు ఘన స్వాగతం లభించింది. ఆమె సాధించిన విజయాన్ని గుర్తించి, రాజంపేట మండల కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఆమె ఇంటికి వెళ్లి సన్మానం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి మాట్లాడుతూ, "బంగి నిర్మల వంటి వ్యక్తులు గ్రామాలకు స్ఫూర్తిదాయకం. ఆమె కష్టంతో, పట్టుదలతో సాధించిన ఈ విజయంతో తండాకు పేరు తీసుకొచ్చింది. ఆమె వంటి యువతుల కోసం ప్రభుత్వం మరిన్ని అవకాశాలు కల్పించాలి," అని పేర్కొన్నారు. సీనియర్ ఉపాధ్యక్షులు భీమరి శ్యామయ్య మాట్లాడుతూ, నిర్మల విజయంతో తండాకు గొప్ప పేరు వచ్చింది. ఆమె సేవా దృక్పథం



పోలీస్ శాఖలో ఇంకా ఉన్నత శిఖరాలను అందుకుంటుందని ఆశిస్తున్నాం," అన్నారు. మాశెట్టి శ్రీధర్ అభిప్రాయపడ్డారు,గ్రామీణ ప్రాంతాల నుంచి మహిళలు పోలీస్ విభాగంలో ప్రవేశించడం అభినందనీయం. ఇది యువతులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు బంగి నిర్మలను అభినందిస్తూ, ఆమె సాధనకు తగిన గుర్తింపు దక్కిందని పేర్కొన్నారు. "ఆమె సాధించిన ఈ ఘనత గ్రామానికి గర్వకారణం. ఆమె కృషి ప్రతీ యువతికి స్ఫూర్తి అవుతుంది అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్టి సెల్ డివిజన్ అధ్యక్షులు మదన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బన్సీలాల్ పాల్గొన్నారు. వారందరూ నిర్మల అభివృద్ధికి, గ్రామానికి ఉన్న కృతజ్ఞతను తెలియజేశారు.మహిళా సాధికారతకు మద్దతుగా సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "మహిళల సాధికారతకు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలి. నిర్మల విజయాన్ని పురస్కరించుకుని, ఆమెను ఆదర్శంగా తీసుకొని మరిన్ని యువతులు ఈ విధంగా ముందుకు రావాలి," అని సూచించారు.బంగి నిర్మల సాధించిన కానిస్టేబుల్ ఉద్యోగం రాజంపేట మండలానికి గర్వకారణం. ఆమె కృషి, పట్టుదల, లక్ష్యసాధన యువతకు మార్గదర్శకం. ఈ సందర్భం గ్రామస్థుల ఆనందాన్ని, నిర్మలపై వారి గర్వాన్ని ప్రతిబింబించింది. గ్రామ యువతకు స్ఫూర్తినిచ్చే ఈ కార్యక్రమం, మహిళల ప్రాముఖ్యత, వారి విజయాలను గుర్తించడంలో కాంగ్రెస్ పార్టీ నిబద్ధతను హైలైట్ చేసింది.

# కామారెడ్డి జిల్లా కేంద్రాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చాలి

## - ఎమ్మెల్యే ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. - విద్యార్థి సంఘాల డిమాండ్

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ., కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమవుతున్నారని అన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో విద్యారంగంలో మండలానికి ఒక మోడల్ స్కూల్ ని తమ సొంత డబ్బులతో నిర్మిస్తామని చెప్పి గెలిచి సంవత్సరం దగ్గర పడుతున్న కానీ విద్యారంగానికి ఇచ్చిన హామీలను మర్చిపోయారని అన్నారు. కామారెడ్డి



జిల్లా కేంద్రంలో ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయడానికి అనేక రకాల సౌకర్యాలు ఉన్న ప్రజా ప్రతినిధి ఎమ్మెల్యే చొరవ చూపకపోవడం తమ నిర్లక్ష్యానికి దోహదపడుతుందని అన్నారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే తమ మేనిఫెస్టోలో చెప్పిన 150 కోట్లతో ఇచ్చిన హామీలను అమలు చేసి ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అలాగే భవిష్యత్ కార్యాచరణ కొరకు ఈ నెల 27 (బుధవారం) రోజు స్థానిక జిల్లా కేంద్రంలో కామారెడ్డి ఎడ్యుకేషన్ అభివృద్ధికై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కావున రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు హాజరై అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో భారతీయ విద్యార్థి మోర్చా బీవీఎం రాష్ట్ర కార్యదర్శి వియం. విఠల్, టీజేఏస్ జిల్లా అధ్యక్షులు కుంబల లక్ష్మణ్ , ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు బరెని సందీప్ కుమార్, ఎస్. యఫ్ ఐ జిల్లా అధ్యక్షులు ముదం అరుణ్ కుమార్, జి. వి. ఎస్ జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ హాస్టల్ ను పరిశీలించిన అదనపు కలెక్టర్

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ అన్నారు. సోమవారం రాత్రి బిక్నూర్ మండలం జంగంపల్లి గ్రామంలోని మహాత్మా జ్యోతి పూలే రెసిడెన్షియల్ హాస్టల్ ను ఆయన పరిశీలించారు. వసతి గృహంలో నివసించే విద్యార్థినులకు వసతి సౌకర్యాలు కల్పించాలని, శుచి కరమైన, రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. విద్యార్థుల చదువు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. స్టోర్ రూం లోని బియ్యం, ఇతర సరుకులను ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విమల, తహసీల్దార్, తదితరులు పాల్గొన్నారు.



# "పాత" పట్టా సర్టిఫికెట్లతో వ్యాపారం

*(మొదటి పేజీ తరువాయి)*

సంబంధంలేనివంటు తహసిల్దార్ కార్యాలయం అధికారులు కొట్టి పారేస్తున్నట్లు తెలిసింది. నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారంలో చర్యలు చేపట్టాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకోకుండా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోందని అంటున్నారు. జర్నలిస్ట్ కాలనీలో కొంతమంది వ్యక్తులు తమ వద్ద ఉంచుకున్న పట్టా సర్టిఫికెట్లతో వ్యాపారం చేస్తున్నారని స్థానికులు బాహాటంగానే పేర్కొంటున్నారు.మండల రెవెన్యూ అధికారులకు కానీ,రెవెన్యూ సర్వేయర్ కు కానీ తెలియని స్థలం పైరవి కారుల కనుసన్నల్లో ఉందంటే అర్థం చేసుకోవచ్చు. నకిలీ పట్టా సర్టిఫికెట్ల వ్యవహారం ఏ స్థాయిలో ఉందనేది చెప్పకనే చెప్పొచ్చు.ఈ వ్యవహారంలో ఇంటిలిజెన్స్, రెవెన్యూ, పోలీస్ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపితే అసలు విషయాలు బయటపడే అవకాశం ఉందని అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఫేక్ పట్టా సర్టిఫికెట్ లతో వ్యాపారం చేస్తున్న వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలి

*(మొదటి పేజీ తరువాయి)*

మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ రోజు ప్రజావాణి లో 70 అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ఆయా దరఖాస్తుల పై ఆయా శాఖాధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి సర్వే పనులు పూర్తిచేయాలని, పూర్తిచేసిన డేటా ను ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ఎలాంటి తప్పులు జరుగకుండా ఎన్యుమరేటరు సేకరించిన సమాచారాన్ని ఆన్లైన్ లో పొందుపరచాలని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం, వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న ఫలహారం, భోజనం, సౌకర్యాలను అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులను ప్రతీ ఒక వసతి గృహానికి ఇన్చార్జ్ నియమించడం జరిగిందని తెలిపారు. ఆయా అధికారులు వారికి కేటాయించిన వసతి గృహానికి వెళ్లి విద్యార్థులకు అందిస్తున్న వాటిని పరిశీలించాలని తెలిపారు. వారి పర్యటనకు సంబంధించిన వివరాలు, ఫోటోలు గ్రూప్ లో పోస్ట్ చేయాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, జడ్పీ సీఈవో చందర్ నాయక్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా హత్య కేసును ఛేదించిన పోలీసులు

**సూర్య- బిక్నూర్**

మండలంలోని కంచర్ల గ్రామ శివారులో ఈనెల 20వ తేదీన గ్రామానికి చెందిన బాలెముల సుగుణ (56) హత్య కేసులో నిందితులను అరెస్టు చేసి సోమవారం పోలీసులు వివరాలు వెల్లడించారు. డి.ఎస్.పి నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం బిబిపేట్ మండలంలోని యాడారం గ్రామానికి చెందిన దండుగుల నవీన్, అల్లెపు మల్లయ్య, అలెపు సాలవ్వ, అల్లెపు ప్రసాద్ ముఠాగా ఏర్పడి రేషన్ బియ్యం కొనుగోలు చేస్తూ దొంగతనాలకు అలవాటు పడి కంచర్ల గ్రామ శివారులో వ్యవసాయ పనులు చేస్తున్న సుగుణ వద్ద ఉన్న మూడు తులాల పుస్తెలతాడును లాక్కొని రాడ్డుతో కొట్టి చంపారు. కాగా నిందితులలో మల్లయ్య అనే వ్యక్తి ఈనెల 22వ తేదీ కుటుంబ కారణాల వల్ల పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడంతో బిబిపేటలో కేసు నమోదు అయింది. దీంతో గతంలో మల్లయ్య పై ఉన్న కేసులను పరిశీలించగా, విషయం వెలుగులోకి రావడంతో కంచర్ల హత్యపై దర్యాప్తు చేస్తున్న పోలీసులు వివిధ కోణాలలో పరిశీలించగా నిందితులను గుర్తించారు. దీంతో ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. నిందితుల వద్ద హత్యకు ఉపయోగించిన ఆయుధంతో పాటు, మూడు తులాల పుస్తెలతాడును స్వాధీనం చేసుకున్నట్లు,ఈ సందర్భంగా కేసును త్వరగా ఛేదించిన సర్కిల్ ఇన్ స్పెక్టర్ సంపత్ కుమార్, ఎస్సై సాయి కుమార్, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డిలను పోలీస్ సిబ్బందిని ఎస్.పి సింధు శర్మ అభినందించారు.

# తెలంగాణ రాష్ట్ర పవర్ ఇంజనీర్స్ కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు

**సూర్య, కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్ర ఇంజనీర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు బ్రాంచ్ నూతన కార్యదర్శి వీ నందకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు బ్రాంచ్ కార్యదర్శి నందకుమార్ కిరణ్ చైతన్య కోశాధికారి సుదర్శన్ రెడ్డి లక్ష్మీ నరసింహ లేడీ రిప్రజెంటేటివ్ సాయి చందన ఈ నూతన కమిటీ పవర్ ఇంజనీర్ రా హక్కులను రక్షించడంలో మరియు సంఘాన్ని మరింత బలపరచడంలో పూర్తి సహకారాన్ని అందజేస్తుందని నూతన కార్యవర్గ సభ్యులకు కామారెడ్డి సర్కిల్ పవర్ ఇంజనీర్లు సందర్భంగా అభినందనలు తెలియజేశారు.

# న్యాయవాదిపై దాడికి నిరసనగా న్యాయవాదులు ర్యాలీ

**సూర్య, నిజామాబాద్ బ్యూరో**

సీనియర్ న్యాయవాది మహమ్మద్ ఖాసిమ్ పై ఖాన్ బ్రదర్స్ భౌతిక దాడి చేయడాన్ని నిరసిస్తూ జిల్లా కోర్టు బార్ హాల్ లో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలోని ఖిల్లారోడ్ ప్రాంతంలో ఉన్న న్యాయవాది మహమ్మద్ ఖాసిమ్ కార్యాలయ స్థలాన్ని అమ్మివేయాలని లేదంటే చంపివేస్తామని బెదిరించి ఆదివారం ఖాసీమ్ కార్యాలయంలో అర్షద్ ఖాన్, ముజఫర్ ఖాన్, ముజాయిద్ ఖాన్ దాడి చేసి తీవ్రంగా గాయపరచడం వగుండాగిరి చేయడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఖాన్లపై అనేక క్రిమినల్ కేసులు ఉన్నాయని వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఖాసీమ్ కార్యాలయం స్థలాన్ని అమ్మాలని దుర్మార్గపు చర్యకు దిగడం సహించరానిదని అన్నారు. నేరపూరిత కుట్రచేసి, ఒక ప్రణాళిక ప్రకారం హింసించడం ఖాన్ బ్రదర్స్ క్రూరత్వానికి నిదర్శనమని ఆయన అన్నారు. నిజామాబాద్ నగరంలో ఖాన్ సోదరుల మాఫియా రౌడీఇజం అకృత్యాలు అరాచకాలు నగరంలో పెరిగిపోయారని, తక్షణమే అరికట్టాలని పోలీసులను కోరారు. రాష్ట్రంలో న్యాయవాద ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని జగన్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులపై జరుగుతున్న భౌతిక దాడులను ఎదుర్కోవడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం నూతన చట్టం తయారు చేస్తున్నదని తెలిపారు. భూమిని అమ్మడం, అమ్మకపోవడం భూయాజమని ఇష్టమని, అమ్మలేదని భౌతిక దాడులు చేయడం అన్యాయమని అన్నారు. ఖాన్ బ్రదర్స్ పై సమగ్ర నేర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. సీనియర్ న్యాయవాదులు ఎర్రం గణపతి, తుల గంగాధర్, పరుచూరి శ్రీధర్ తదితరులు మాట్లాడుతూ ఖాసీమ్ కు అండగా న్యాయవాద సమాజం అండగా నిలబడుతుందని తెలిపారు. ఖాసీమ్ తమ్ముడు, న్యాయవాది మహమ్మద్ షాదుల్లా, ఖాసీమ్ కుమారుడు, న్యాయవాది మహమ్మద్ ఖాలీద్ ,ఖాన్ బ్రదర్స్ హింసించిన తీరును వివరించారు.సమావేశం అనంతరం అధిక సంఖ్యలో న్యాయవాదులు జిల్లాకోర్టు ఆవరణ నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. తిలక్ గార్డెన్, గాంధీ చౌక్, అహ్మది బజార్ మీదుగా ఖిల్లా రహదారి పక్కన గల న్యాయవాది మహమ్మద్ ఖాసీమ్ కార్యాలయం చేరుకుని కార్యాలయంను పరిశీలించారు. తిరిగి ర్యాలీ గా సర్దార్ వల్లభాయ్ పటేల్ చౌరస్తా, పులాంగ్ చౌరస్తా నుండి ప్రగతి ఆసుపత్రికి చేరుకుని వైద్య చికిత్స పొందుతున్న ఖాసీమ్ ను పరామర్శించారు. అక్కడి నుండి నిజామాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ రాజా వెంకటరెడ్డి కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. దాడికి పాల్పడిన ఖాన్ బ్రదర్స్ ను వెంటనే అరెస్ట్ చేయాలని, నేర విచారణను త్వరితగతిన పూర్తి చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేయాలని కోరారు. కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, కార్యదర్శి సురేష్ దొన్పాల్, కోశాధికారి దీపక్, న్యాయవాదులు అపూర్వ, గంగోనే కవిత, మానిక్ రాజు, ఆశ నారాయణ, పడిగెల వెంకటేశ్వర్ మాజీ పిపి మధుసూదన్ రావు, హరిప్రసాద్, వి.భాస్కర్, శ్యామ్ బాబు అయ్యూబ్ సదుల్ల ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



## సబ్ జూనియర్ పరుగు పందెంలో క్రీడాకారుల ప్రతిభ

**సూర్య- బిక్కనూర్**



సబ్ జూనియర్ అండర్-12 పరుగు పందెం పోటీలలో మండల కేంద్రానికి చెందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సబ్ జూనియర్ పరుగు పందెం పోటీలలో ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్న భాగ్యశ్రీ బంగారు పతకం గెలుచుకోగా, మధుప్రియ రజత పథకాన్ని గెలుచుకుంది, అలాగే మీనా కుమారి కాంస్య పతకాన్ని గెలుచుకున్నట్లు కోచ్ భరత్ తెలిపారు. కాగా భాగ్యశ్రీ, మధుప్రియలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల పిడి నరసింహారెడ్డి, కోచ్ భరత్ క్రీడాకారులనుఅభినందించారు

## నేడు బోధన్‌లో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

**సూర్య ఎడపల్లి**

నేడు మంగళవారం విద్యుత్ సబ్ డివిజన్ ఎడపల్లి పరిధి లో నీ బోధన్ రూరల్ ,ఎడపల్లి మండలం ,రెంజల్ మండలాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఎడపల్లి విద్యుత్ సబ్ డివిజన్ ఏడిఈ ప్రభాకర్ సోమవారం పత్రిక ముఖంగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన్ రూరల్ ,ఎడపల్లి మండలం ,రెంజల్ మండలం ,ల గ్రామాల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక బోధన్ లోని భీముని గుట్ట వద్ద మంగళవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు సెక్షన్ రూరల్ ఆఫీసులో ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు హాజరుకావాలని పరిష్కార వేదికకు నిజామాబాద్ ఫోరం సభ్యులు ,ఎరుకల నారాయణ టీజీ ఎన్పీడీసీఎల్ చైర్మన్, రామకృష్ణ ,కిషన్, రాజా గౌడ్ టీజీ ఎన్పీడీసీఎల్ మెంబర్లు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు..

## తాళం వేసిన రెండిళ్లలో చోరీ

**సూర్య కామారెడ్డి**



జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ కాలనీలో తాళం వేసి రెండు ఇళ్లల్లో చోరీ జరిగింది. కాలనీలో నివాసం ఉండే నర్సయ్య, రాజు అనే ఇద్దరు తమ ఇళ్లకు తాళం వేసి వేరే ఊరికి వెళ్లారు. ఇంటి తాళాలను దుండగులు పగులగొట్టి తులంన్నర బంగారు ఆభరణాలు, 22 తులాల వెండి పట్టీలు, రూ.30 వేల నగదును ఎత్తుకెళ్లారు. బాధితులు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సొసైటీ కేంద్రాలకు ఎలక్ట్రానిక్ కాంటల పంపిణీ

**సూర్య బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డిలు నూతనంగా వచ్చిన ఎలక్ట్రానిక్ కాంటాలను మండలంలోని సింగిల్ విండో సొసైటీ కేంద్రాలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మమ్మద్ ఇలియాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాపనోల్ల స్వామి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, నాయకులు దయాకర్ రెడ్డి, తాటిపాముల లింబాద్రి, చేపూరి రాజు, నరసింహారెడ్డి, సింగిల్ విండో సొసైటీ చైర్మన్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## చీనూర్ వేణుగోపాల స్వామి ఆలయంలో కన్నుల పండువగా సామూహిక సత్యనారాయణ వ్రతం

**సూర్య నాగిరెడ్డిపేట్**



కార్తీక మాసం చివరి సోమవారం మండలంలోని చీనూర్ గ్రామం లోని వేణుగోపాల స్వామి ఆలయంలో సోమ వారం సామూహిక సత్యనారాయణ వ్రతాలను కన్నుల పండువగా నిర్వహించారు. వేణుగోపాల స్వామి ఆలయంలో వేద బ్రాహ్మణోత్తములు గోపాలచారి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 35 మంది జంటలు పాల్గొని సత్యనారాయణ వ్రతాన్ని వేద మంత్రోచ్చారణాల మధ్య భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న దాన ప్రసాదం నిర్వహించారు. ఈ సామూహిక సత్యనారాయణ వ్రతాన్ని తిలకించేందుకు చీనూర్ గ్రామంతో పాటు ఇతర గ్రామాల భక్తులు భారీగా తరలివచ్చారు.

## మాజీ జెడ్పిటిసి తిరుమల్ గౌడ్‌ను పరామర్శించిన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు

**సూర్య కామారెడ్డి**

దోమకొండ మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి తిరుమల్ గౌడ్ గారి తల్లి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించి సంతాపం ప్రకటించి సానుభూతి తెలియపరిచినజిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ మాజీ జెడ్పిటిసి తల్లి ఫోటోకు నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో భీమ్ రెడ్డి. ఇంద్రసేనారెడ్డి. సుభాష్ రెడ్డి. అనంతరెడ్డి. సుతారి రమేష్. యాదవ రెడ్డి. రమేష్ గౌడ్. నౌసిలాల్ నాయక్. సుదర్శన్. స్వామి. లింబాద్రి. దయాకర్ రెడ్డి. గాల్ రెడ్డి. లింగారెడ్డి. అబ్రబోయిన స్వామి. వెంకట్ గౌడ్.నర సింహారెడ్డి. భూమా గౌడ్. నాగరాజు . సిద్దయ్య. సాయిలు. బిరేన్ సందీప్. కన్నయ్య. వెంకటేష్ రామస్వామి గౌడ్. సుధాకర్ రెడ్డి. చందు. రాజశేఖర్. మధు.తదితరులు పాల్గొన్నారు.



## రాజంపేటలో ప్రజావాణి కార్యక్రమం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పలు అంశాలపై ఆదేశాలు జారీ చేశారు తహసీల్దార్ అనిల్ కుమార్ తెలిపారు. సామాజిక ఆర్థిక సర్వేను వేగంగా పూర్తి చేసి, తక్షణమే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.కేజీబీవీ విద్యార్థులకు నాణ్యమైన భోజనంకేజీబీవీ విద్యార్థుల కోసం భోజన నాణ్యత పెంపొందించేందుకు మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ, ఎంపీవోలతో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.తహసీల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో రఘురాం, ఎంఏఓ శృతి తదితర సంబంధిత శాఖాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

## ఈనెల 29న జిల్లా గ్రంధాలయ సర్వసభ్య సమావేశం

**- కార్యదర్శి వంశీకృష్ణ**

**సూర్య కామారెడ్డి**

ఈనెల 29న జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎస్.వంశీ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 29 నవంబర్ 2024 న జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వ సభ్య సమావేశం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. 2024-25 సంవత్సరం బడ్జెట్ ఆమోదం, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ వంటి అంశాలపై సమావేశం నిర్వహించబడినని తెలిపారు. ఇట్టి సమావేశమునకు అధికారులు, సభ్యులు సకాలంలో హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

## నాగిరెడ్డి పేట్ హాస్టల్‌ను తనిఖీ చేసిన జిల్లా ఏఎస్‌డబ్ల్యూ అధికారి

**సూర్య నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డిపేట్ మండల కేంద్రం లోని ఎస్సీ బాలుర హాస్టల్ ను సోమవారం జిల్లా ఏ ఎస్ డబ్ల్యూ అధికారి వెంకటేష్ తనిఖీ చేశారు. హాస్టల్ లోని రికార్డులను పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలు, తాగునీరు, భోజనం మొదలైన వాటిని తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేధారు. అనంతరం హాస్టల్ విద్యార్థులు ల బోధన తీరుని పరిశీలించారు. చదువుపైన ప్రత్యేక శ్రద్ధవహించి, కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలి సాధించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వార్డెన్ రాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**సూర్య- బిక్కనూర్**



రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ చెప్పారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ, సన్నా వరి ధాన్యానికి 500 బోనస్ చెల్లిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు పాపనోళ్ల స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాయకులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

## - సిఐటియు డిమాండ్

**సూర్య, నిజామాబాద్ బ్యూరో**



వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎం అందరినీ రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎం లందరినీ రెగ్యులర్ చేయాలని కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో 2000 సంవత్సరం నుండి ఇప్పటి వరకు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఎ.ఎన్.ఎమ్.లు రెగ్యులరైజేషన్, కనీస వేతనాలు, ఇతర చట్టబద్ధ సౌకర్యాలు అమలు చేయాలని దశాబ్దాల తరబడి దశలవారి పోరాటాలు, నిరవధిక సమ్మెలు చేస్తున్నారని తెలిపారు. అయినా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. సమ్మెల సందర్భంగా ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని, గతంలో సమ్మె సందర్భంగా ఎ.ఎన్.ఎమ్.ల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం 2023 సెప్టెంబర్ 2న మెమో నెం. 7716/జి/2023-1 ద్వారా ముగ్గురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసిందని తెలిపారు. కమిటి ఎ.ఎన్.ఎమ్.లతో సమావేశం జరిపి వారి సమస్యల పరిష్కారం కోసం సమగ్ర నివేదికను ప్రభుత్వానికి ఇవ్వాలని మెమోలో పెర్కొన్నారని అన్నారు. కమిటి ఇప్పటి వరకు సమావేశం కాలేదని, పైగా కమీటి రిపోర్టు లేకుండానే 20 24 డిసెంబర్ 29వ తేదిన రాత పరీక్ష ఉంటుందని ప్రకటించడం వలన ఎ.ఎన్.ఎమ్.లు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆమే వెల్లడించారు. ప్రభుత్వం వెంటనే త్రిసభ్య కమిటీని ఎ.ఎన్.ఎమ్.లతో సమావేశ పరిచి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎ.ఎన్.ఎమ్.లకు రాత పరీక్ష లేకుండ రెగ్యులర్ చేయాలని, సర్వీసు వెయిటేజి 50 మార్కులు ఇవ్వాలని కోరారు. వయోపరిమితిని ఎత్తి వేయాలని, సమాన పనికి సమాన వేతనం అందించాలని, ఎక్స్రేషియ, ఆరోగ్య భీమ సౌకర్యం కల్పించాలని నూర్జహాన్ డిమాండ్ చేశారు. జనాభా ప్రతిపదికన సబ్ సెంటర్లను పెంచాలని ఆమే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్ ఏఎన్ఎం జిల్లా నాయకురాలు ప్రమీల, పుష్ప, కవిత, సావిత్రి, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పా సన్నిధానానికి విరాళం అందించిన గురు స్వాములు

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని ఉత్తర శబరిమళ అయ్యప్ప స్వామి సేవాసమితికి సోమవారం సన్నిధానంలోని పలువురు గురు స్వాములు 90 స్టీల్ ప్లేట్లు, గ్లాసులు టిఫిన్ ప్లేట్లను అందించినట్లు రవి గౌడ్ గురు స్వామి తెలిపారు.ప్లాస్టిక్ పేపర్లను గ్లాసులను వాడకం నివారించడానికి దాతలైన స్వాములు 90 అన్నం స్టీల్ ప్లేట్లు 90 టిఫిన్ స్టిల్ ప్లేట్లు,గ్లాసులను దత్తు గురుస్వామి,ఉదయగిరి రామారావు గురు స్వామి,ఆకుల సాయిలు స్వాములకు సన్నిదనానికి 30 కుర్చీలను ముప్పిడి నగేష్ గురు స్వామి,8 టేబుల్స్ సామల చంద్రం గురుస్వామి,రెండు పెద్దవి వంట పొయ్యిల పర్మల్ల శ్రీకాంత్ రెడ్డి గురుస్వామి,శ్రీరామ్ గురు స్వామి, వంట సామానులను అందజేశారు. లక్ష్మీనారాయణ గౌడ్ గురుస్వాములను.ఉత్తర శబరిమళ అయ్యప్ప సేవా సమితి లింగంపేట్ గురుస్వాములు చంద్రమౌళి, శ్రీకాంత్, రవి గౌడ్ గురుస్వాములు వారికి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు సిద్దాగౌడ్ స్వామి,లింగాగౌడ్ స్వామి,సతీష్ స్వామి,రాజిరెడ్డి స్వామి,కేతావత్ రవి స్వాములు అయ్యప్పా మాలదారులు పాల్గొన్నారు.

## పొగాకు బట్టీలను తనిఖీ చేసిన అధికారులు

**సూర్య రెంజల్**



మండలంలోని కందకుర్తి గ్రామంలో పొగాకు బట్టీలో వల్ల గ్రామస్తులు అనారోగ్యంగా పాలవుతున్నారని గతంలో ఫిర్యాదు చేయడంతో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తనిఖీ చేసినట్లు తహసిల్దార్ శ్రవణ్ కుమార్ తెలిపారు. సోమవారం గ్రామంలో ఉన్నటువంటి పొగాకు బట్టిలను తనిఖీ చేపట్టారు. గ్రామంలో ప్రజలు అనారోగ్యల బారిన పడుతూ ఇబ్బందులు పడుతున్నారని కొందరు ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ చేసి,వాటిపై గ్రామస్తులతో పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. చట్ట ప్రకారం గ్రామానికి సుమారు కిలోమీటర్ దూరంకు పైగా పొగాకు బట్టీలను ఏర్పాటు చేసుకోవాలని అధికారులు తెలిపారని అన్నారు. ఆయన వెంట ఆర్ఐ రవికుమార్, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, జూనియర్ అసిస్టెంట్ గౌతమ్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## హనుమాన్ మందిరం పునర్నిర్మాణానికి ప్రత్యేక పూజలు

**సూర్య, లింగంపేట్-**



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో సోమవారం హనుమాన్ మందిరం పునర్నిర్మాణం కోసం ప్రస్తుతం ఉన్న హనుమాన్ ఆలయం వద్ద వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు హనుమాన్ కమిటీ సభ్యులు తెలిపారు.వేద బ్రాహ్మణులతో హెూమం జరిపించి మందిరం పునర్నిర్మానం కోసం గోమాతతో విగ్రహాలు కదిలించడం జరిగిందన్నారు. భక్తిశ్రద్ధలతో హనుమాన్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు హెూమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాజు పంతులు,వేద పండితులు, హనుమాన్ కమిటీ సభ్యులు నిజ్జన రామలింగం, కందుకూరి బాబా గౌడ్, తలారి యాదగిరి,పిట్ల వెంకటి,మెకానిక్ సాయిలు,జోగయ్యల నార గౌడ్,బంధం సంతు,మణిగిరి నాగరాజు,తలారి శ్రీను,తలారి సాయిబాబా,బాసు చంద్రయ్య,గ్రామ పెద్దలు,హనుమాన్ భక్తులు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు విద్య, వైద్యం, భూమి, ఇల్లు ఉచితంగా అందించాలి

### - ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్

**సూర్య, నిజామాబాద్ బ్యూరో**



తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు తదితర ప్రజలకు ఉచితంగా ప్రభుత్వమే అందించాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుమన్ మహారాజ్ డిమాండ్ చేశారు. సోమవారం నిజామాబాద్ డిఎస్ పి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ధర్నా చౌక్ వద్ద ధర్నా చేపట్టారు. ధర్నా అనంతరం ఎన్ టిఆర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ అర్హులైన ఎస్సి, ఎస్టీ, బిసి ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి తమ డిమాండ్లను పరిష్కారం చేయాలని కోరారు. రాజ్యాంగ ఫలాలు ప్రజలందరికి అందాలని ఆయన సూచించారు. ప్రభుత్వం స్పందించని యెడల ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడుతుందని సుమన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్రరాష్ట్ర కమిటీ సభ్యులు ప్రేమ్ కుమార్, జిల్లా అధ్యక్షులు మహిపాల్ మహారాజ్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## పశుగణను ప్రారంభించిన మండల పశు వైద్యాధికారి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలో సోమవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశుగణన కార్యక్రమాన్ని మండల పశు వైద్యాధికారి డాక్టర్ దేవేందర్ మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న పాడి గేదెలు, గొర్రెలు, మేకలు, కోళ్లు, ఇతర జంతువుల వివరాలను సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పశుగణన దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని, తద్వారా దేశంలో పశు సంపద ఎంత ఉందో తెలుస్తుందని, పశు సంపదను బట్టి పాడి రైతులకు ప్రభుత్వం నుండి రాయితీ ద్వారా పశువులను అందించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ తమ వద్ద ఉన్న పశువుల వివరాలను సిబ్బందికి తేల్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సురేష్, మహేష్ గౌడ్, కృష్ణ, అనిత, సందీప్, భరత్ ఉన్నారు

### ప్రజల విశ్వాసం కోల్పోయిన

## బీఆర్ఎస్ పార్టీకి ధర్నా చేసే నైతిక హక్కు లేదు

### -టీపిసిసి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీయొద్దీన్

**సూర్య, లింగంపేట్**



తెలంగాణ రాష్ట్రంలో ప్రజల విశ్వాసం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీకి ధర్నాలు చేసే నైతిక హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ టిపిసిసి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీయోద్దీన్ అన్నారు.ఆయన సోమవారం లింగంపేట్ విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు.గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు లేని ప్రేమ గిరిజనులపై ఇప్పుడు ఎక్కడిదని పేర్కొన్నారు. లగచర్ల మంటను మానుకోటకు విస్తరించాలన్న మీ ప్రయత్నాన్ని,మీ కుయుక్తులను,మీ దురాలోచనను చైతన్య వంతులైన మహబూబాబాద్ ప్రజలు తిప్పి కొట్టాలన్నారు.10 సంవత్సరాల మీ పాలనలో ప్రశ్నించిన వారిని బెదిరించి జైల్లో పెట్టిన మీరు ధర్నాలు,రాస్తారోకోలు అంటూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజల విశ్వాసం కోల్పోయిన మీరు కోర్టు అనుమతితో ఎన్ని ధర్నాలు చేసిన దండగే అని ఎద్దేవ చేశారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ ఇవ్వాలి

### - బోధన్ సబ్ కలెక్టర్‌కి వినతి

**సూర్య, బోధన్**




నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 వరకు బోధన్ సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా చేసి సబ్ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్. ఆర్. పి. డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర సహాయి కార్యదర్శి యేషాల గంగాధర్ మాట్లాడుతూ., రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం వికలాంగులకు 6000 పెన్షన్ వెంటనే ఇవ్వాలి వృద్ధులకు వితంతులకు 4000 పెన్షన్ ఇవ్వాలి. కొత్తగా దరఖాస్తు పెట్టుకున్న వారి అందరి కూడా పెన్షన్ ఇవ్వాలి వికలాంగులకు వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలి వికలాంగులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలి ఇంటి స్థలాలు ఇవ్వాలి కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలాల్లో ప్రతి రంగంలో ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేయాల తదితర సమస్యలన్నీ పరిష్కారం చేయాలా లేని ఎడల డిసెంబర్ 9వ తారీఖు నాడు చలో హైదరాబాద్ ఉంటుందని, దానికి రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి గ్రామం నుండి ఇంటికొకరు ఊరుకొక్క బండి అని నినాదంతో పెద్ద ఎత్తున తరలివచ్చి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలపైన ఒత్తిడి తెచ్చి మా సమస్యలు సాధించుకుంటామని ప్రభుత్వాల్ని డిమాండ్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గైని రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్రస్థాయి కార్యదర్శులు యేశాల గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు శ క్ నజీర్, జిల్లా సహాయ కార్యదర్శి నాగమణి, జిల్లా కమిటీ సభ్యులు ముంజం సాయిలు, రాకేష్ వర్మ, సాయమ్మ, సవీత, శ్రీనివాస్, చింటూ, పోషవ్వ, సావిత్రి, లావణ్య, షేక్ మసీమ హైమది, సుల్తానా బేగం తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మొరం రవాణాను అడ్డుకున్న గ్రామస్తులు

**సూర్య రెంజల్**

మండలంలోని నీలా గ్రామ శివారులో గల ఖజానా చెరువు కుంట నుండి అక్రమంగా మొరం రవాణాను చేస్తున్నారని సమాచారం మేరకు గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకొని అడ్డుకున్నారు. సోమవారం ఖజానా చెరువులో కొందరు అక్రమార్కులు అక్రమంగా మొరం తవ్వకాలను చేపడుతూ, చెరువును పూర్తిగా పెద్దపెద్ద గుంతల మయంగా, భయంకరంగా తయారు చేస్తున్నారన్నారు. అక్రమంగా మొరం తవ్వకాలు చేపడుతున్న వారిపై అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సంఘన స్థలంలో ఉన్న జెసిపి మరియు టిప్పర్లను రెంజల్ తాహసిల్దార్ కు మరియు ఎస్ఐకి అప్పగించినట్లు వారు తెలిపారు. ఈ అడ్డగింత కార్యక్రమంలో వైసిపి యోగేష్, గ్రామ పెద్దలు రాఘవేందర్, బోయ కులస్తులు, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.



## గండ్ర వెంచర్‌పై ప్రజావాణిలో ఫిర్యాదు

**సూర్య మాక్లూర్**



గండ్ర ప్రాజెక్టు (వెంచర్) అక్రమ వెంచర్ అని 2వ, డివిజన్ కార్పొరేటర్ మలవత్ రాయ్ సింగ్ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు పిర్యాదు చేశారు.దేవాదాయ భూమిని,ఇరిగేషన్ భూములను కాపాడాలని కలెక్టర్ కీ విన్నవించారు.సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కార్పొరేటర్ కీ హామీ ఇచ్చారు.

# ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో
# అక్కడ దేవతలను పూజించినట్టే

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి**

**సూర్య, నిజామాబాద్ బ్యూరో**

ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవతలను పూజించినట్టేనని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి అన్నారు.కుటుంబంలోని మహిళల మధ్య సఖ్యత సమన్వయం ఉన్నప్పుడు ఎలాంటి సమస్యలు తలెత్తలేవని తెలిపారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళ హింస వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాన్ని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రికన్స్ట్రక్షన్ నిర్వహించ బడుతున్న సఖి వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి, ట్రైనీ కలెక్టర్ సాకేత్ కుమార్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బస్వా రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు సూదం లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టిలో మహిళకు ఓ గొప్ప




స్థానం ఉందని, మహిళను గౌరవించుకోవడం, ఎక్కడైతే స్త్రీ గౌరవింపబడుతుందో అక్కడ దేవతను పూజించినట్టు వారన్నారు. ప్రస్తుత తరుణంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ ఇంకా మహిళలపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడైతే కుటుంబంలో అమ్మాయి అబ్బాయి తేడా చూపిస్తూ పెంచడం వలన కూడా ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. తల్లిదండ్రులు ఆడవారి పట్ల గౌరవంగా ఉండడం, నడుచుకోవడం, మంచి నడవడిక పద్ధతులు నేర్పినట్లయితే అదే నడవడికతో పిల్లలు సమాజంలో ఉంటారని తెలిపారు. అదేవిధంగా కుటుంబంలో కుటుంబ పెద్దలను పిల్లలు గౌరవిస్తే అది చూసి ముందు తరాల పిల్లలు కూడా గౌరవించడం నేర్చుకుంటారని తెలిపారు. మహిళల సంరక్షణార్థం ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన ఇంట్లో పెద్దలు మంచి - చెడు చెప్పకపోతే ఇలాంటి నైతిక విలువలు కోల్పోయి మహిళలపై దాడులకు పాల్పడుతారని తెలిపారు. కొన్ని వేల కేసులు గృహహింస కేసులు, వరకట్న వేధింపుల కేసులు నమోదు కావడం బాధాకరంగా ఉందని న్యాయమూర్తి పద్మావతి ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని కేసులు నమోదు కావడానికి కారణం కూడా ఇంట్లో పెద్దలు చిన్నపాటి సమస్యలు సైతం చూసి చూడనట్లు వ్యవహరించడమేనని అన్నారు. అనవసరంగా కేసుల బారిన వెళ్లి ప్రశాంతమైన జీవితాన్ని పాడు చేసుకోవద్దని సూచించారు. కుటుంబం నిలవాలంటే ఇంటి పెద్దల బాధ్యత ముఖ్యంగా ఉంటుందని మరోసారి గుర్తు చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు మహిళలు ప్రదర్శించిన నాటక ప్రదర్శనలు అబ్బురపరిచాయి. పలువురు మహిళలను అలాగే నాటక ప్రదర్శన చేసిన చిన్నారులను మరియు వివిధ రంగాల్లో సేవలు అందించే మహిళలను ఘనంగా సన్మానించారు. వైద్య రంగం డా.రోహిణి, న్యాయవాది వసంత కుమారి, టీచింగ్ విమల, సమాజం సేవా రంగంలో లక్ష్మి దేవి, స్పోర్ట్స్ రంగంలో శ్రీవాణి, పరిశ్రామిక రంగంలో లతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, సఖి అడ్మినిస్ట్రేషన్ భానుప్రియ, కౌన్సిలర్లు, సఖిసిబ్బందిపాల్గొన్నారు.









# నేడు కార్మిక, రైతు సంఘాల నిరసన ప్రదర్శన

**సూర్య, నిజామాబాద్ బ్యూరో**

కార్మిక, రైతు సంఘాల ఆద్వర్యంలో మంగళవారం జరిగే నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ తెలిపారు. సోమవారం ఎన్ ఆర్ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త కార్మిక రైతు, సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగాజిల్లా కేంద్రంలో కార్మిక రైతు సంఘాల ఐక్య కార్యకరణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. రాజీవ్ గాంధీ ఆడిటోరియం వద్ద సభ జరిపి, ధర్నా చౌరస్తా వరకు భారీ ర్యాలీ ఉంటుందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఆపాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలను తగ్గించాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను జీఎస్టిలో చేర్చాలన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానన్న హామీని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను




ఎత్తివేయాలని, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని కృష్ణ డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు కంపెనీలకు అప్పగించే విధానానికి స్వస్తిపలకాలని కోరారు. డిమాండ్ల సాధన కోసం జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని కార్మికులోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్, జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్, జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్, జిల్లా నాయకులు కే.సాయన్న, రవి, గంగాధర్ పాల్గొన్నారు.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**సూర్య నాగిరెడ్డిపేట్**

మండలంలోని బంజారా తండా సమీపంలో గల వేంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో సోమవారం నాగిరెడ్డిపేట్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంఈఓ పోచయ్య మనువరాలు స్వరూప వివాహ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్, మండల కోఆర్డినేటర్ సభ్యుడు నరసింహారెడ్డి, నాగిరెడ్డిపేట్ గ్రామ అధ్యక్షుడు సాయగౌడ్,నాయకులు మసియొద్దీన్, , కిష్టయ్య, సాయికుమార్, బాలరాజు, విజయ్, హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని నాగారం గ్రామంలో నూతనంగా నిర్మించే రోడ్డు నిర్మాణ పనులను వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ., రైతులు పంట పొలాలకు వెళ్లే వారి కోసం 50 లక్షలతో రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నార్ల సురేష్ గుప్తా,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, నాయకులు పీట్ల శ్రీధర్, ఏజాజ్, గంగుల గంగారం, మాజీ సర్పంచ్ రాచప్ప, సంబంధిత శాఖల అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ హాస్టల్ ను పరిశీలించిన అదనపు కలెక్టర్

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ అన్నారు. సోమవారం రాత్రి బిక్నూర్ మండలం జంగంపల్లి గ్రామంలోని మహాత్మా జ్యోతి పూలే రెసిడెన్షియల్ హాస్టల్ ను ఆయన పరిశీలించారు. వసతి గృహంలో నివసించే విద్యార్థినులకు వసతి సౌకర్యాలు కల్పించాలని, శుచి కరమైన, రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. విద్యార్థుల చదువు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. స్టోర్ రూం లోని బియ్యం, ఇతర సరుకులను ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విమల, తహసీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పవర్ ఇంజనీర్స్ కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్ర ఇంజనీర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు బ్రాంచ్ నూతన కార్యదర్శి వీ నందకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు బ్రాంచ్ కార్యదర్శి నందకుమార్ కిరణ్ చైతన్య కోశాధికారి సుదర్శన్ రెడ్డి లక్ష్మీ నరసింహ లేడీ రిప్రిజిటివ్ సాయి చందన ఈ నూతన కమిటీ పవర్ ఇంజనీర్ రా హక్కులను రక్షించడంలో మరియు సంఘాన్ని మరింత బలపరచడంలో పూర్తి సహకారాన్ని అందజేస్తుందని నూతన కార్యవర్గ సభ్యులకు కామారెడ్డి సర్కిల్ పవర్ ఇంజనీర్లు సందర్భంగా అభినందనలు తెలియజేశారు.